సతతము తనుమది కొలుతును
వితరణ గుణనిధి గజముఖు విఘ్నేశ్వరునిన్
గతియని అతనిని తలతును
అతులమతినిమరలమరల ఆనందముతోన్

పూజింతును నే సతతము
రాజీవనయను సురగణరాజసుతేశున్
మాజీవము కాధారము
రాజిల్లుచు గుహుని గొలుతు రాగము తోడన్

నమ్మితి నే మది నీశుని
సమ్మతితో సకల జగతి సౌభాగ్యకరున్
నెమ్మది పూజలు సేయగ

ముమ్మాటికి గావు శివుని ముక్కంటివిభున్

అమ్మా పార్వతి నినునే

ముమ్మాటికి తలచి కొలతు మోదము తోడన్

ఇమ్మా నాకున్ నీకృప

నెమ్మోమున నన్ను గావు నీరజ నయనా

శ్రీరాముని దయ కోసము

నోరారగ మనమంతయు నుతియింపంగా

ధారాళమైన కృపతో

ఆరాముడు మనను గాచు ఆనందముగా

నుతియింతును నేసీతను

సతతమ్ము్మను మదిని కొలిచి సంతోషముగా

అతులితప్రేమాదరమున

పతినినెపుడుదలచుపరమ పావనమూర్తిన్

అతులిత బలాగ్రగణ్యుని

జితమన్మథ సుందరునిన్ శ్రితజనపాలున్

గతియగు కపిగణశ్రేష్ఠున్

సతతముగొలిచెదవిడువక సద్భక్తమణిన్